క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలంటూ ప్రచారం



పాతపాడులో ప్రచారం చేస్తున్న బూత్ కమిటీ సభ్యులు

కొనకనమిట్ల: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల విజయాన్ని కాంక్షిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని పాతపాడులో బూత్ కమిటీ సభ్యులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే అన్నా, చెవిరెడ్డిలను గెలిపిస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అండదండలతో నియోజకవర్గం రూపురేఖలు మారతాయని సర్పంచ్ దొంతిరెడ్డి జయమ్మ చినరామిరెడ్డి, పెదరామిరెడ్డి అన్నారు.

నిష్పక్షపాతంగా ఓట్లు వేయించాలి



సిబ్బందితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

మార్కాపురం టౌన్: మార్కాపురం నియోజకవర్గంలో ఇళ్ల వద్ద ఉండి ఓట్లు వేసే వృద్ధులు, వికలాంగులతో నిష్పక్షపాతంగా ఓట్లు ఎన్నికల సిబ్బంది వేయించాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా సూచించారు. ఆదివారం తన కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ శనివారం నుంచి మూడు రోజుల పాటు జరుగుతున్న ఓట్ ఫ్రమ్ హోమ్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన వికలాంగులు, వృద్ధుల వద్దకు వెళ్లి నిష్పక్షపాతంగా ఓటుహక్కు వేసుకునేలా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బంది తమ స్వంత ప్రలోభాలకు పాల్పడి ఓట్లు వేయించవద్దని హెచ్చరించారు. రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి



ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మార్కాపురం: ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించాలని వార్డు కౌన్సిలర్ దూదేకుల ప్రసాద్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి గౌస్ మొహిద్దీన్‌లు కోరారు. వైఎస్సార్ సీపీ పథకాలను గడప గడపకూ అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతోందన్నారు. అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం వారు కంభం రోడ్డు, శివాజీ నగర్‌ల్లో ప్రచారం చేశారు. అభ్యర్థుల గెలుపు ఖాయమని, ప్రతి ఒక్కరూ తమ మద్దతు వైఎస్సార్ సీపీకి తెలుపుతున్నారని పేర్కొన్నారు. డీవీఆర్, కోటిరెడ్డి, వలి పాల్గొన్నారు.

యర్రబాలెంలో ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న శ్రీలత, వైఎస్సార్ సీపీ నాయకులు

కంభం: మండలంలోని యర్రబాలెంలో ఆదివారం సాయంత్రం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు శ్రీలత స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాష్ట్రంలో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, ఎంపీటీసీ జమ్ములదిన్నె లక్ష్మీదేవి, సర్పంచ్ మద్దు శ్రీనివాస్ యాదవ్, సబ్బసాని సాంబశివారెడ్డి, పుల్లారెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

చెన్నారెడ్డిపల్లి సర్పంచ్ మృతి



సుబ్బమ్మ (ఫైల్)

తర్లుపాడు: మండలంలోని చెన్నారెడ్డిపల్లి సర్పంచ్ మురారి సుబ్బమ్మ (70) ఆదివారం సాయంత్రం మృతి చెందింది. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతోంది. సర్పంచ్ మృతితో చెన్నారెడ్డిపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కుందురు సత్యనారాయణరెడ్డి, గ్రామస్తులు సందర్శించి నివాళులర్పించారు.

జగనన్న గెలుపు ప్రజల కోసమే

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



ప్రచార రథం నుంచి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

బేస్తవారిపేట: రాష్ట్రంలో జగనన్న గెలుపు ప్రజల కోసమేనని వైఎస్సార్ సీపీ గిద్దాలురు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రెట్లపల్లె, సలకలవీడు, కలగొట్ల, మల్లాపురం, చింతలపాలెం, గొట్టమిమ్డ్ల, ఒందుట్ల, పందిళ్లపల్లె, పెంచికలపాడు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పేద వర్గాలను చిన్నచూపు చూసి కేవలం పెత్తందారులకు మాత్రమే పెద్దపీట వేశారని ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను నిలిపి వేసే కుట్రలకు పాల్పడుతున్నాడని, అబద్ధపు, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యాడని తెలిపారు. 2014 ఎన్నికల్లో ఇష్టారాజ్యంగా 600 పైగా హామీలు ఇచ్చి గాలికొదిలేశారన్నారు. సీఎం జగనన్న పేద వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు తన సొంత మనుషులను చాటి చెప్పారని, కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని ప్రతి పేదవాడికి అందించి వారి జీవితంలో వెలుగులు నింపారని వివరించారు. అమ్మఒడి నుంచి ఆరోగ్యశ్రీ వరకు, చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ మంచి చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతోందని పేర్కొన్నారు. సీఎం జగనన్న సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగారని, సంక్షేమ ఫలాలు గడప వద్దకే చేర్చారని వివరించారు. సచివాలయాల వ్యవస్థ ద్వారా గ్రామస్వరాజ్యం దిశగా అడుగులు వేశారన్నారు. అన్నీ వర్గాలకు మేలు చేసిన జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, మాజీ ఎంపీపీ పి.వెంకటరాజు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, సర్పంచ్‌లు ఓబిలబోయిన ఆదిలక్ష్మమ్మ, జిల్లెల మహాలక్ష్మమ్మ, ఆర్లగడ్డ దానమ్మ, పోలక వెంకట సుబ్బారెడ్డి, ఆవుల అరుణకుమారి, మొగుళ్లూరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు ఆవుల రంగమ్మ, చింతా రాణెమ్మ, వెన్నా వెంకటలక్ష్మమ్మ, తమ్మినేని కోటమ్మ, గలిజేరుగుళ్ల సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ మాజీ మండల అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి పాల్గొన్నారు.



మహిళలతో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ సతీమణి కల్పనరెడ్డి

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

గిద్దలూరు రూరల్: జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పాదలకుంటపల్లెలో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై మీ ఓటు వేయాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. అన్నివర్గాల ప్రజలకు జగనన్న ప్రభుత్వమే శ్రీరామ రక్ష అని అన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రతి గ్రామంలో మెరుగైన సేవలు అందించిన జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోవాలన్నారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. జగనన్న ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేశారు. ఎంపీపీ కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బి.ఓబులరావు, చేరెడ్డి రంగస్వామిరెడ్డి, గడ్డం తిరుపతియాదవ్, పోలురాజు యాదవ్ పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసే అన్నాను గెలిపించండి



ప్రచారంలో అన్నా అనూష, వైఎస్సార్ సీపీ నేతలు

మార్కాపురం: ప్రజలకు సేవ చేసే మంచి వ్యక్తి అన్నా రాంబాబును భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన సతీమణి అన్నా దుర్గాకుమారి, కోడలు అనూషలు కోరారు. ఆదివారం వారు మార్కాపురం పట్టణంలో ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పార్టీ నాయకులతో కలిసి వారు ఇంటింటా ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత అన్నా రాంబాబు తీసుకుంటారని, ఒంగోలు పార్లమెంటు అభివృద్ధి బాధ్యత డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తీసుకుంటారని చెప్పారు. జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు పొదిలిలో నివాసం ఏర్పరుచుకుని సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు 99 శాతం అమలు జరిగాయని, పథకాలు కొనసాగాలన్నా, కొత్త పథకాలు అమలుకు నోచుకోవాలన్నా ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో మరోసారి ఫ్యాను గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును, ఎంపీగా భాస్కర్‌రెడ్డిని దీవించి జగనన్నను సీఎంగా చేసుకుందామన్నారు. కార్యక్రమంలో చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ, కౌన్సిలర్లు దారివేముల హర్షిత, భాగ్యలక్ష్మి, సిరాజ్, కరీమున్, నాసర్‌వలి, నాగ అరుణ, సీహెచ్ అంజమ్మ, కరిముల్లా, సలీమ్, భాను, చంద్రశేఖర్, జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ కరీంబాషా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంభంలో వైఎస్సార్ సీపీ నాయకుల భారీ ర్యాలీ



మాట్లాడుతున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్



ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కంభం: సంక్షేమ పథకాలు కొనసాగించుకోవాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ అన్నారు. ఆదివారం సాయంత్రం జాకీర్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేయడానికి లోకల్, నాన్ లోకల్‌తో పనిలేదని, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డిది సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం అని, ఆయన విద్యావంతుడు, సమాజంలోని సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి అని, అటువంటి వ్యక్తిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పొరపాటున టీడీపీకి ఓటేస్తే చంద్రముఖి నిద్ర లేస్తుందని, జన్మభూమి కమిటీలు వచ్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడతాయన్నారు. ప్రతిపక్షపార్టీలు వర్గ విభేదాలు పెంచే కుట్రలు చేస్తున్నాయని, వాటి కుట్రలను తిప్పి కొట్టి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డిని, ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, మహబూబ్ పీరా, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాయమాటలు ఇక ఎన్నాళ్లు?

● టీడీపీ నాయకుల తీరు సిగ్గుచేటు



పార్టీ కండువాతో బారాహిమామ్, ఆయన అనుచరులు

కొనకనమిట్ల: టీడీపీ నాయకుల మాయమాటలు, టీడీపీ అభ్యర్థి చేస్తున్న బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చూస్తుంటే ప్రజలు అసహ్యించుకుంటున్నారని, మాయమాటలు మానండి.. నీతిమాలిన రాజకీయాలు ఇంకా ఎన్నాళ్లు చేస్తారంటూ ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మోరా శంకరరెడ్డిలు సూటిగా ప్రశ్నించారు. శనివారం సాయంత్రం మండలంలోని సిద్ధవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు బారాహిమామ్‌ను పలకరించారు. మాయమాటలు చెప్పి దగ్గరకు రమ్మని టీడీపీ కండువా కప్పి వాట్సప్ గ్రూపుల్లో పెట్టారు. ఆదివారం విషయం తెలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు, స్థానిక సర్పంచ్ ఆర్ మరియమ్మ ఇమ్మానియేల్, ఎంపీటీసీ మీరావలి, మాజీ సర్పంచ్ శ్రీనుతో పాటు స్థానిక నాయకులు బారాహిమామ్‌ను కలిసి చర్చించారు. తాను పార్టీ మారలేదని, టీడీపీ వారు బలవంతంగా వారి పార్టీ కండువా కప్పారని వివరించారు. తాను ఎప్పటికీ వైఎస్సార్ సీపీకి అండగా ఉంటానని స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ మళ్లీ ఎటూ గెలవలేమని తన ఉనికిని కాపాడుకోవటానికి కందుల గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి ఏదో లబ్ధిపొందాలని చూస్తున్నారని, ఎప్పటికీ అలా జరగదన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌లో 724 ఓట్లు



పోస్టల్ బ్యాలెట్ ఓటు వేస్తున్న ఉద్యోగి

మార్కాపురం: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభమైంది. ఎన్నికల పోలింగ్ విధుల్లో ఓపీఓలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న 724 మంది ఉద్యోగులు ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గత శనివారం నాడు 603 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

టీడీపీ నేతల ప్రలోభాల పర్వం

పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓట్లు వేసే ఉద్యోగుల వివరాలు తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకులు ఓటుకు రెండు నుంచి మూడు వేలు ఇస్తామంటూ ఉద్యోగులతో బేరసారాలకు దిగారు. అధికారంలోనికి రాగానే మీరు కోరుకున్నచోటికి బదిలీ చేస్తామని, ప్రమోషన్లు ఇస్తామని అలవీకాని హామీలు ఇచ్చారు. కాగా పలువురు ఉద్యోగులు టీడీపీ ప్రకటించిన మానిఫెస్టోపై పెదవివిరుస్తూ సమాధానాలు దాటవేశారు. టీడీపీ ప్రలోభాలకు ఉద్యోగులు లొంగలేదు.

వైఎస్సార్ సీపీలోకి చేరికల జోరు



డాక్టర్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీకి మద్దతు తెలియజేస్తున్న ఎస్టీలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని రాచర్ల రోడ్డు 20వ వార్డు ఎస్టీ కాలనీకి చెందిన 30 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలిచారు. నాయకులు చేరెడ్డి గురువారెడ్డి, గురుప్రసాద్ యాదవ్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని ఒంగోలు రోడ్డులో కంటైనర్ కార్యాలయం ఆవరణలో ఆదివారం గిద్దలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి బావమరిది డాక్టర్ అశోక్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు. తమ కాలనీలో వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజార్టీ సాధించేందుకు కలిసి కట్టుగా ప్రయత్నిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు మానం రమణారెడ్డి, డి.రామిరెడ్డి, బాలనాగిరెడ్డి పాల్గొన్నారు.

అన్నా, చెవిరెడ్డిలను గెలిపించండి



కొనకనమిట్ల ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న మహిళలు

కొనకనమిట్ల: ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు పార్టీ నియోజకవర్గ, ఎంపీ అభ్యర్థులు అన్నా రాంబాబు, చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరుతూ పార్టీ మహిళా నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఆదివారం కొనకనమిట్ల బస్టాండ్, ఎస్సీ కాలనీల్లో ప్రచారం చేపట్టి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మహిళా నాయకురాలు దోర్నాల వరలక్ష్మమ్మ, వరికూటి శిరీషా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వచ్చాయని గుర్తు చేశారు. అభివృద్ధి లక్ష్యంగా పాలన చేస్తున్న జగనన్నను మరొక్కసారి ఆశీర్వదించాలని ఇంటింటా నవరత్నాల మేనిఫెస్టో బుక్‌లెట్ అందజేశారు. ప్రచారంలో జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు వైస్ సర్పంచ్ మెట్టు అల్లూరురెడ్డి, పగడాల తిరుపతిరెడ్డి, మహిళా నాయకులు మోరా అరుణ, సుబ్బమ్మ, రాజ్యలక్ష్మి, గుంటూరు అనూరాధ, దోర్నాల మౌనిక, సానికొమ్ము బాజిలక్ష్మి, ఉడుముల రమణమ్మ, కట్ట లక్ష్మి, పోతిరెడ్డి లక్ష్మి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు



గాయాలపాలైన వారిని పరిశీలిస్తున్న తహసీల్దార్

గిద్దలూరు రూరల్: బొలెరో వాహనం వెనుక వైపు కట్టుకుని తీసుకెళ్తున్న కంకర మిషన్ ప్రమాదవశాత్తు ఊడిపోవడంతో నలుగురు గాయపడ్డారు. ఈ సంఘటన ఒంగోలు రోడ్డులోని కొత్తపట్నం రెస్టారెంట్ వద్ద ఆదివారం జరిగింది. రంగారెడ్డి పల్లె వైపు నుంచి గిద్దలూరు వైపుగా వస్తున్న బొలెరో వాహనం వెనుక ఉన్న కంకర మిషన్ ప్రమాదవశాత్తు బొలెరో వాహనం నుంచి తప్పిపోయి రోడ్డు పక్కనే ఉన్న బైక్‌లను ఢీకొట్టింది. ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిలో కంభం మండలంలో విలేజీ సర్వేయర్లుగా పనిచేస్తున్న వినయ్, నాగార్జున, కాశీతో పాటు మరో వ్యక్తి ఉన్నాడు. అనంతరం పోలీసులు వారిని చికిత్స కోసం స్థానిక ఏరియా వైద్యశాలకు తరలించారు. నాగార్జునకు తీవ్ర గాయాలవడంతో అతడిని మెరుగైన చికిత్స కోసం నరసరావుపేటకు తరలించారు. కంభంలో విలేజి సర్వేయర్లుగా పనిచేస్తున్న ముగ్గురు గిద్దలూరు ఎలక్షన్ విధుల్లో పాల్గొని తిరిగి వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న తహసీల్దార్ సిద్ధార్థ్ ఏరియా వైద్యశాలకు వెళ్లి వారిని పరామర్శించారు.

జగన్ పాలనలోనే మహిళల ఆర్థికాభివృద్ధి



జేపీ చెరువులో ఎన్నికల ప్రచారం చేస్తున్న పద్మారెడ్డి, పక్కన వైఎస్సార్ సీపీ నాయకులు

రాచర్ల: మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసిందని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అక్క పద్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని జేపీ చెరువులో ఆమె ఇంటంటా ప్రచారం చేశారు. ఆమెకు స్థానిక మహిళలు కుంకుమ బొట్టుపెట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో మహిళల సంక్షేమానికి అనేక పథకాలు, కార్యక్రమాలను చేసినట్లు చెప్పారు. ప్రధానంగా అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, చేయూత, ఆసరా, సున్నా వడ్డీ పథకాల ద్వారా మహిళల ఖాతాల్లోకి నగదు జమ చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి గెలిపించాలని కోరారు. సర్పంచ్ షేక్ ఖాశింబీ, మాజీ సర్పంచ్‌లు కన్నసాని చిన్న ఓబులేసు, పగిడి అల్లూరి రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ మౌలాలీ, దొక్కుపల్లి వెంకట సుబ్బారెడ్డి, మేకల నరసింహులు, పులిగుజ్జు బాలస్వామి, డి.తంగెళ్ల, శోభన్‌బాబు పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టోను నమ్మని ప్రజలు



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి

కొమరోలు: టీడీపీ అబద్ధపు మానిఫెస్టోను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని, ప్రజలు అన్నీ తెలుసుకుంటున్నారని గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. పట్టణంలోని రాజుగారికోటలో వెలసిన సాయిబాబా దేవాలయంలో ఆదివారం రాత్రి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయం నుంచి చెక్‌పోస్టు వరకు ప్రధాన రహదారిలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేపీ ఓటర్ల వద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఆదరించాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ అభ్యర్థించారు. అనంతరం నాగార్జునరెడ్డి నాలుగు రోడ్ల కూడలి వద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని హామీలతో టీడీపీ చెబుతున్న అబద్ధను మానిఫెస్టోను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. జగనన్న హయాంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసిందన్నారు. గతంలో చంద్రబాబు చేసిన అరాచకాలను గుర్తుంచుకోవాలని, ఆయనకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. ప్రజలు తనకు మద్దతుగా నిలిచి మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు కామూరి రమణరెడ్డి, జెడ్పీటీసీ సారె వెంకట నాయుడు, ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.